www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

సోమవారం 17.02.2025


## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003






# ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట

## 18 మంది మృతి

- 30 మందికి తీవ్రగాయాలు
- ఉన్నతస్థాయి దర్యాప్తు ప్రారంభం
- ప్రధాని సంతాపం
- మృతులకు రూ. 10 లక్షల పరిహారం

2లో

కలంజ్యోతి, న్యూ ఢిల్లీ :

న్యూ ఢిల్లీ రైల్వేస్టేషన్ లో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 18కి చేరింది. తొక్కిసలాటపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. తొక్కిసలాట అనంతరం పలు రైళ్లను రద్దు చేశారు. ఈ ప్రమాదంలో 14 మంది మహిళలు సహా 18 మంది మృతి చెందారు. అనేకమందికి గాయాలయ్యాయి. వారిని ఎల్ఎన్ జేపీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. తొక్కిసలాట 14, 15 ప్లాట్ ఫామ్ లపై జరిగింది. 14వ నెంబర్ ప్లాట్ ఫామ్ లో ప్రయాగ్ రాజ్ వెళ్లే రైలు ఆగింది. పెద్ద ఎత్తున ప్రయాణికులు వచ్చారు. అదే సమయంలో స్వతంత్ర సేనాని ఎక్స్ ప్రెస్, భువనేశ్వర్ ఎక్స్ ప్రెస్ వచ్చాయి. దీంతో 14, 16వ నెంబర్ ప్లాట్ ఫారమ్ లపై ఒక్కసారిగా ప్రయాణికులు వెళ్లడం వల్ల తొక్కిసలాట జరిగింది. గాయాలైన వారికి 15 మంది ప్రత్యేక వైద్యుల బృందం చికిత్సలు అందజేస్తుంది. మరోవైపు మృతదేహాలను వారి వారి కుటుంబ సభ్యులకు రైల్వే శాఖ అప్పగించింది. మృతులకు రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది.






- అధికారుల పనితీరులో మార్పు రావాలి
- 'లైఫ్ ఆఫ్ ఏ కర్మ యోగి- ఏ మెమరీ ఆఫ్ సివిల్ సర్వెంట్' పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్ రెడ్డి

4లో




# ఏసీ గదులకే పరిమితమైతే ఎలా?






కలంజ్యోతి

సోమవారం 17.02.2025

# ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట

## 18 మంది మృతి.. 30 మందికి తీవ్రగాయాలు

- ఉన్నతస్థాయి దర్యాప్తు ప్రారంభం
- ప్రధాని సంతాపం
- మృతులకు రూ. 10 లక్షల పరిహారం





**కలంజ్యోతి, న్యూ ఢిల్లీ :** న్యూ ఢిల్లీ రైల్వేస్టేషన్ లో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 18కి చేరింది. తొక్కిసలాటపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. తొక్కిసలాట అనంతరం పలు రైళ్లను రద్దు చేశారు. ఈ ప్రమాదంలో 14 మంది మహిళలు సహా 18 మంది మృతి చెందారు. అనేక మందికి గాయాలయ్యాయి. వారిని ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. తొక్కిసలాట 14, 15 ప్లాట్ ఫామ్ లపై జరిగింది. 14వ నెంబర్ ప్లాట్ ఫామ్ లో ప్రయాగ్ రాజ్ వెళ్లే రైలు ఆగింది. పెద్ద ఎత్తున ప్రయాణికులు వచ్చారు. అదే సమయంలో స్వతంత్ర సేనాని ఎక్స్ ప్రెస్, భువనేశ్వర్ ఎక్స్ ప్రెస్ వచ్చాయి. దీంతో 14, 16వ నెంబర్ ఫ్లాట్ ఫారమ్ లపై ఒక్కసారిగా ప్రయాణికులు వెళ్లడం వల్ల తొక్కిసలాట జరిగింది. గాయాలైన వారికి 15 మంది ప్రత్యేక వైద్యుల బృందం చికిత్సలు అందజేస్తుంది. మరోవైపు మృతదేహాలను వారి వారి కుటుంబ సభ్యులకు రైల్వే శాఖ అప్పగించింది. మృతులకు రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది.

**పరిహారం ప్రకటన..**

తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారికి రైల్వే శాఖ పరిహారం ప్రకటించింది. మృతి చెందిన వారికి రూ. 10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 2.5 లక్షలు, స్వల్పంగా గాయాలైన వారికి రూ. లక్ష పరిహారాన్ని ప్రకటించింది.

**దర్యాప్తు ప్రారంభం..**

కాగా.. తొక్కిసలాటపై ఉన్నతస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. రైల్వేలకు చెందిన ఇద్దరు సభ్యుల ఉన్నత స్థాయి కమిటీ ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించింది. అన్ని సీసీటీవీ ఫుటేజీలను స్వాధీనం చేసుకుంది.

**పలు రైళ్లు రద్దు..**

తొక్కిసలాట విషయం తెలుసుకున్న అధికారులు ఢిల్లీ రైల్వే స్టేషన్ కు రావాల్సిన వెళ్లాల్సిన రైళ్లను రద్దు చేశారు. పరిస్థితి అదుపులోకి తీసుకున్నారు. ప్రయాగ్ రాజ్ కు వెళ్లే రైళ్ల సమయాల్లో మార్పు చేశారు.

**ప్రమాదానికి కారణం..**


పాట్నా వైపు వెళ్తున్న మగధ్ ఎక్స్ ప్రెస్ న్యూ ఢిల్లీ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ నంబర్ 14పై నిలబడి ఉంది. జమ్మూ వైపు వెళ్తున్న ఉత్తర సంపర్క్ క్రాంతి ప్లాట్‌ఫారమ్ నంబర్ 15పై నిలబడి ఉంది. ఈ సమయంలో ప్లాట్‌ఫారమ్ నంబర్ 14,15 వైపు వస్తున్న ఒక ప్రయాణీకుడు మెట్లపై నుంచి జారిపడి పడిపోయాడు. అతని వెనుక నిలబడి ఉన్న చాలా మంది ప్రయాణికులు అతన్ని తప్పించే క్రమంలో కిందపడ్డారు. దీంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీ దర్యాప్తు చేస్తోంది. కొద్ది సమయం రైళ్లను రద్దు చేసినా, తిరిగి పునరుద్ధరించాం. ప్లాట్‌ఫారమ్‌లో ఎటువంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉంది. అదనపు బలగాలు, సహాయక బృందాలను మోహరించామని రైల్వే అధికారులు ప్రకటించారు.



## ప్రధాని మోదీ విచారం

**న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రియమైన వారిని కోల్పోవడం బాధాకరమన్నారు. వారందరికీ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.**





# ఘనంగా శ్రీమల్లికార్జునస్వామి జాతర

## పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ పార్టీ కొలన్ హన్మంత్‌రెడ్డి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** సూరారం డివిజన్ పరధిలోని మెట్టుకానిగూడలో శ్రీమల్లికార్జున స్వామి జాతర ఘనంగా జరిగింది. ఆలయం కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు జాతరకు ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాండుయాదవ్, బాలమల్లేష్, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుచాడి జన్మదిన వేడుకలు

**కలంజ్యోతి, నిర్మల్ :** జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ లో డీసీసీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం డీసీసీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరి రావు జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. సంతోషంగా ఒకరికొకరు తినిపించుకున్నారు. బాణసం చాపేల్చారు. అనంతరం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో రోగు లకు, మహిళలకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం డోవ్ వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మల్, సారంగపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్ను, మునిసిపల్ మాజీ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ,వివిధ మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఎంబడి రాజేశ్వర్, గండి రామన్న సాయి బాబా ఆలయ కమిటీ చైర్మన్ గంగోని భూరాజ్, దేవరకోట దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ కొండ శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాజిద్ అహ్మద్ ఖాన్, మాజీ జిల్లా జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు అతీక్ అహ్మద్, మజర్, కలీం, మాజీ కౌన్సిలర్ పోశెట్టి, శేఖర్, సందీప్, జిషాన్, శ్రీనివాస్, సింధియా సోమేష్, తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**కలంజ్యోతి, నిర్మల్ :** ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ సేవలు చిరస్మరణీయమని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకలు నిర్మల్ జిల్లా బాసరలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం, హిందూ ధర్మ పరిరక్షణకు, బంజారాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు సంత్ సేవాలాల్ అని కొనియాడారు. వారి స్ఫూర్తితో, వారు సూచించిన సన్మార్గంలో ప్రజలందరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యేలు రామారావ్ పటేల్, జాదవ్ అనిల్, ఎమ్మెల్సీ అభ్యర్థి మాల్క కొమురయ్య, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, తుకారాం, జాదవ్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

**కలంజ్యోతి, గీసుగొండ :** నడికూడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీవేంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వహులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## సమ్మక్క–సారక్కను దర్శించుకున్న రేవూరి

**కలంజ్యోతి, గీసుగొండ :** ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ తల్లులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరకాల నియోజక వర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, తల్లుల దీవెనలు ప్రతి ఒక్కరి పై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలో విషాదం

### ప్రముఖ చిత్రకారుడు ప్రింటర్స్ అధినేత మృతి



**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా కేంద్రంలో ప్రముఖ చిత్రకారుడు, సాయి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటర్స్ అధినేత మచ్చ రవి గుండె పోటుతో మృతి చెందారు. శనివారం సాయంత్రం గుండె పోటు రాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఫ్లెక్సీ అసోసియేషన్ సభ్యులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్ కు చెందిన రవి చాలాకాలం నుండి ఫ్లెక్సీ ప్రింటర్స్ ను నిర్వహిస్తు ఇక్కడ స్థిరపడ్డారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల రాజకీయ నాయకులు, పలువురు పట్టణ ప్రముఖులు సంతాపం వెలిబుచ్చారు. ఆయన మృతికి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి భోగ శ్రావణి నివాళులర్పించి సంతాపం తెలిపారు.





## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

### అందించిన అల్లం బాలకిషోర్ రెడ్డి

**కలంజ్యోతి, గీసుగొండ :** వరంగల్ జిల్లా నందనాయక్ తండ గ్రామంలో భూక్య వీరేందర్, భూక్య విజయ, బాధవత్ రమణి, బాధవత్ దంజ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకుని వారి కుటుంబాలను అల్లం బాలకిషోర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. అలాగే మండల నాయకులు అల్లం మర్రెడ్డి, జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్, కందికొండ రాజ్ కుమార్, యాగోని రజనీకాంత్, మూగల మహేష్, తుప్పరి ఉదయ్ మృతుల కుటుంబాలకు రూ.20 అందించారు. కార్యక్రమంలో బానోతు రాఘవేంద్ర, సాయిలి ప్రభాకర్, మాజీ సర్పంచులు బాధావత్ అమ్మి పంతులు, కేలోతు సరోజస్వామిచౌహన్, ధర్మంసోత వీరన్న, భూక్య రమేష్, సాయిలిస్వామి, వాంకుడోత్ రాజు, తిరుపతి, కొమురయ్య, కృష్ణ, వీరన్న, రాంబాబు, మండల రవి, బాలాజీ, నరేష్, భాను, రమేష్, చంద్రబాన్ రెడ్డి, నరసింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రజావాణి రద్దు

**కలంజ్యోతి, జగిత్యాల : జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అధికారులు ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.**

# మల్యాలలో శివ దీక్షలు ప్రారంభం

**కలంజ్యోతి, మల్యాల : మల్యాల మండల కేంద్రంలో ఆదివారం శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక మఠమాంజనేయ, మార్కండేయ ఆలయంలో దాదాపు 30 మంది వరకు భక్తులు శివ మాలను ధరించారు. ఈ నెల 27 మహా శివరాత్రి వరకు అంటే 11 రోజుల పాటు దీక్షలు కొనసాగుతాయని గురుస్వామి గుండేటి మోహన్ తెలిపారు.**



# ఏసీ గదులకే పరిమితమైతే ఎలా?

## సీఎం రేవంత్ రెడ్డి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ప్రభుత్వ అధికారుల ఆలోచనలో, వారు పని చేస్తోన్న విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కొందరు అధికారులు ప్రజాక్షేత్రంలోకి వెళ్ళడానికి ఇష్టపడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకరన్, శేషన్, మన్మోహన్ సింగ్ లాంటి అధికారులను ప్రతిక్షణం గుర్తు చేసుకుంటూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. అయితే కొంతమంది అధికారులు ప్రజాక్షేత్రంలోకి వెళ్ళకుండా ఏసీ గదులకు మాత్రమే పరిమితం అవుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశ పెట్టినా అవి అధికారుల ద్వారా మాత్రమే ప్రజలకు చేరతాయని, అధికారులు ఏసీ గదులు వదిలి రాకపోతే అవి ఏ విధంగా వారికి అందుతాయని ప్రశ్నించారు. ఆదివారం బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ ఇనిస్టిట్యూట్ లో 'లైఫ్ ఆఫ్ ఏ కర్మ యోగి ఏ





మెమరీ ఆఫ్ సివిల్ సర్వెంట్' అనే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఐఏఎస్ అధికారులు నిత్యం ప్రజల్లో ఉండేవారని.. గతంలో అధికారులు, రాజకీయ నాయకులు అంశాలను ప్రస్తావిస్తే అందులోని లోతుపాతులు, లాభ నష్టాలను వివరించేవారని అన్నారు. కానీ ఈ రోజుల్లో ఎందుకో అది తగ్గిపోయిందన్నారు. అధికారులు నిబద్ధతతో పని చేస్తేనే ప్రజలకు మంచి జరుగుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు.

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ రచించిన 'లైఫ్ ఆఫ్ ఏ కర్మ యోగి' పుస్తకంలో తాను సివిల్ సర్వెంట్ గా ప్రజల కోసం ఏమేం చేశారో.. ఎలాంటి కష్టాలు ఎదుర్కొని, విజయాలు సాధించారో పొందుపరిచారని అన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఈ పుస్తకాన్ని చదివి.. గోపాలకృష్ణ లాగ ప్రజల బాగు కోసం పాటుపడాలని సూచించారు. అధికారులు ప్రజాక్షేత్రంలో ఎంత తిరిగితే అంత మంచిది అని, ప్రజల అవసరాలు ఏంటో స్వయంగా తెలుసుకోవచ్చని అన్నారు.

# మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలం రాజారం గ్రామ మాజీ సర్పంచ్ ఎడిపల్లి రాజిరెడ్డి ఆయన కుమారుడు మాజీ ఎంపీపీ ఎడిపల్లి అశోక్ ను ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఇటీవల రాజిరెడ్డి సతీమణి మాజీ సర్పంచ్ ఎడిపల్లి సత్తవ్వ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పరామర్శించి, ఓదార్చారు. కార్యక్రమంలో నాయకులు దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, శనిగారపు తిరుపతి, గోపి, జగన్, శ్రీనివాస్, జలంధర్, తదితులున్నారు.



# కృష్ణా జలాలు తరలుతుంటే మీరేం చేస్తున్నారు

## మాజీ మంత్రి హరీశ్‌రావు

**కలంజ్యోతి, హైదరాబాద్ :** కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అడ్డూ అదుపు లేకుండా తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ ఏం చేస్తున్నారని మాజీమంత్రి హరీష్ రావు నిలదీశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీ ప్రభుత్వం గండి కొడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుండటం దుర్మార్గం అన్నారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కుల ను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ఆయన ఆరోపించారు. ఈ ఏడాదిలోనే 646 టీఎంసీలు తరలిస్తే ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా అని ఆయన ప్రశ్నించారు. సాగర్ ఆనకట్ట కేంద్ర బలగల ఆధీనంలో ఉందని,వారి పర్యవేక్షణలో మాత్రమే నీటిని విడుదల చేసుకోవాల్సి ఉన్నప్పటికీ ఏపీ మాత్రం ఇష్టారాజ్యంగా నీటిని తరలిస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ తాగు నీటి అవసరాలకు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నిలువ ఉంచాల్సిన కోటాను ఏపీ తీసుకెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని దుయ్యబట్టారు. శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో మిగులు నిల్వలు లేకున్నా పోతిరెడ్డిపాడు, సాగర్ కుడి కాల్వ ద్వారా ఇప్పటికే ఏపీ నీటిని తరలిస్తూ మొండిగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం ఉమ్మడి ప్రాజెక్టులకు సంబంధించి నీటి వినియోగానికి కేఆర్ఎంబీ పరిధిలోని త్రిమెన్ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అయితే ఈ ఏడాది ఇంత వరకు త్రిమెన్ కమిటీ మిటింగ్ పెట్టలేదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బోర్డుపై ఒత్తిడి చేయ దంలో, నీటి తరలింపు చేయకుండా ఏపీని నిలువరించడంలో తద్వారా తెలంగాణ నీటి హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ సర్కారు ఘోరంగా విఫలమైందన్నారు. ఏపీ దూకుడు, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్య వల్ల ఇప్పటికే నాగార్జున సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లు ఖాళీ అయిన పరిస్థితి నెలకొందన్నారు. మరో వైపు వేసవి పూర్తిగా మొదలు కాలేదని, కానీ తెలంగాణ రైతులు నీళ్ళ కోసం రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఏపీ నీటి తరలింపును ఇప్పటికైనా అడ్డుకోకపోతే సాగర్ ఆయకట్టుకు ప్రమాదం ఏర్పడనుందని హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సాగర్ లో నీటిమట్టం పడిపోతే హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య సైతం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాలని, ఆ మేరకు కృష్ణ బోర్డుపై ఒత్తిడి తేవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# ఫౌజీ యువరాణి అలియా భట్?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇటీవల 'సలార్' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ సాధించారు. ప్రస్తుతం వరుస చిత్రాల్లో నటిస్తూ దూసుకుపోతున్నారు. ప్రభాస్ రాజాసాబ్, స్పిరిట్, సలార్-2, కల్కి-2, వంటి ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. అలాగే డార్లింగ్ 'కన్నప్ప' మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. అంతేకాకుండా సీతారామం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇటీవల 'సలార్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ సాధించారు. ప్రస్తుతం వరుస చిత్రాల్లో నటిస్తూ దూసుకుపోతున్నారు.ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వంలో 'పౌజీ' మూవీ చేస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ సరసన ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తోంది. అయితే ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఈ క్రమంలో.. తాజాగా, ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తున్నట్లు సమాచారం. ఇందులో బాలీవుడ్ స్టార్ బ్యూటీ అలియా భట్ యువరాణి పాత్రలో నటిస్తున్నట్లు టాక్. ఆమె పాత్ర కీలకంగా ఉండబో తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై చిత్రయూనిట్ అలియా భట్‌ను సంప్రదించగా.. దీనికి ఆమె కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే ఇందులో ఆమె గెస్ట్ రోల్ చేస్తుందా? లేదా? అనే విషయం తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుం డటంతో అది తెలుసుకున్న నెటిజన్లు వావ్ సూపర్ అని అంటున్నారు.